

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు**
గౌరవ ముఖ్యమంత్రివర్యులు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటి (APFPS)
# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



**శ్రీ టీజీ భరత్**
గౌరవ మంత్రివర్యులు
పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ



## ప్రధానమంత్రి - సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం

### మీ వ్యాపారాన్ని సమున్నత స్థాయికి తీసుకువెళ్ళడానికి ఒక సువర్ణావకాశం !!!

ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారానికి ఆధునిక సాంకేతికత జోడించి, వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించాలని కలలు కంటున్నారా? అయితే మీకు ప్రభుత్వం కల్పిస్తున్న సువర్ణావకాశమే ఈ PMFME పథకం. మీ వ్యాపారంలో అన్ని విధాలుగా తోడ్పడి, ఆధునిక సాంకేతికతతో, మిమ్మల్ని సంఘటిత రంగంలో ఉన్న పెద్ద వ్యాపారస్తులకు ధీటుగా, పోటీగా నిలబెట్టటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

---

ముఖ్యఉద్దేశ్యాలు:

**ఆర్థికతోడ్పాటు**

లబ్ధిదారుడి వ్యాపారాభివృద్ధికి కావలసిన అధునాతన పరికరాల కొనుగోలుకు మరియు వర్కుషెడ్ల నిర్మాణానికి అయ్యే వ్యయంలో 10% మాత్రమే లబ్ధిదారుడి పెట్టుబడి, ప్రభుత్వం బ్యాంకు ద్వారా 90% ఋణ సౌకర్యం కల్పిస్తూ, 35% సబ్సిడి సౌకర్యం కల్పిస్తోంది.

**సాంకేతిక శిక్షణ మరియు తోడ్పాటు**

వ్యాపారాన్ని సమున్నత స్థాయికి తీసుకువెళ్ళడానికి అవలంబించాల్సిన ఆధునిక పద్ధతులు, పరికరాల వాడకం ఇత్యాది విషయాలలో నిపుణులచే సూచనలు, దానికి కావల్సిన మెరుగైన శిక్షణ కల్పించబడుతుంది.

**మార్కెట్ సపోర్టు**

సంఘటిత రంగంలో ఉన్న పెద్ద రిటైల్ వ్యాపారులతో సమన్వయ పరుస్తూ, పెద్ద బ్రాండ్లకు ధీటుగా, పోటీగా నిలవడానికి కావాల్సిన బ్రాండింగ్ & మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తూ, పోటీని తట్టుకోవడానికి కావలసిన మెళకువలు, అవలంబించాల్సిన పద్ధతులపై శిక్షణ ఇప్పించడం జరుగుతుంది.

**ప్రభుత్వ గుర్తింపుల కల్పన**

అదనంగా లబ్ధిదారులకు MSME గా గుర్తింపు పొందడానికి కావలసిన ఉద్యమ్ రిజిష్ట్రేషన్, ఆహార పరిశ్రమ నిర్వహణకు తప్పనిసరిగా పొందవలసిన ఫుడ్ లైసెన్స్‌లు కూడా ఈ పథకం ద్వారా నిర్ణీత రుసుముపై ప్రభుత్వం కల్పించడం జరుగుతుంది.

**ప్రాజెక్టు వ్యయంలో**
**90% ఋణ సౌకర్యం**
**35% సబ్సిడి**

**అర్హత**

- 18 సం॥ పైబడిన వారు.
- ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తమ పరిశ్రమ యొక్క అభివృద్ధి లేదా నూతన పరిశ్రమ స్థాపన చేయగోరువారు.

**అప్లై చేయువిధానం**

- లబ్ధిదారులు సంబంధిత రిసోర్స్ పర్సన్‌ని కాని, జిల్లా అధికారిని కాని సంప్రదించి నిర్ణీత సమాచారం మరియు డాక్యుమెంట్లు సమర్పించి వారిచే ఆన్లైన్ నందు నమోదు చేయించుకోవలెను. ఈ ప్రక్రియ పూర్తిగా ఉచితం.
- ప్రభుత్వ పరిశీలన తరువాత అప్లికేషన్ బ్యాంకుకు నివేదించబడుతుంది. దీని నిమిత్తం లబ్దిదారుడు బ్యాంకును తామే ఎంపిక చేసుకోనవచ్చును.
- అప్లికేషన్ స్థాయి నుంచి లబ్ధిదారుడి యూనిట్ స్థాపించి, విజయవంతంగా నడుపుకొనే వరకు వారికి తగు సూచనలివ్వడానికి మా రిసోర్స్ పర్సన్‌లు ఎల్లప్పుడూ మీ వెన్నంటే ఉంటారు.

గమనిక : ఈ ప్రతి ప్రాథమిక సామాచారం కొరకు మాత్రమే ఉద్దేశించడమైనది. మరింత సమగ్ర సమాచారం కొరకు మా వెబ్‌సైటు www.pmfmeap.org ని సందర్శించడం లేదా దిగువ ఇచ్చిన నెంబర్లలో మా సంబంధిత జిల్లా అధికారులను సంప్రదించడం చేయగలరు.

జిల్లా నోడల్ అధికారి :

సంబంధిత రిసోర్స్ పర్సన్ :

హెల్ప్‌లైన్ : 9513736373

## ప్రాసెసింగ్ చేయదగు ఉత్పత్తులు

| ప్రాధమిక ఉత్పత్తి | ఉత్పత్తి 1 | ఉత్పత్తి 2 | ఉత్పత్తి 3 | ఉత్పత్తి 4 | ఉత్పత్తి 5 |
|---|---|---|---|---|---|
| బియ్యం | బియ్యం పిండి | రైస్ బ్రాన్ ఆయిల్ | నూడుల్స్ | బియ్యం పిండి స్నాక్స్ | అప్పడాలు తదితర ఉత్పత్తులు |
| మామిడి | మామిడి పల్ప్ | మామిడి ఊరగాయలు | మామిడి జాం/తాండ్ర | మామిడి ఐస్ క్రీమ్ | మామిడి జూస్ తదితర ఉత్పత్తులు |
| జీడిపప్పు | జీడిపప్పు బటర్ | వేయించిన మసాలా జీడిపప్పు | జీడిపప్పు పాలు | జీడిపప్పు బిస్కట్లు | జీడిపప్పు చిక్కి తదితర ఉత్పత్తులు |
| పసుపు | పసుపు పొడి | పసుపు కాప్సుల్స్ | పసుపు టీ | | తదితర ఉత్పత్తులు |
| మిరపకాయలు | మిరపకాయ సాస్ | మిరపకాయ పొడి | మిరపకాయ పేస్ట్ | | తదితర ఉత్పత్తులు |
| చిరు ధాన్యాలు | చిరు ధాన్యాల పిండి | చిరు ధాన్యాల ఆధారిత స్నాక్స్ | చిరు ధాన్యాల జావ/ మాల్ట్ పిండి | సేమియా | పాస్తా / మాకరోని తదితర ఉత్పత్తులు |
| కందులు | కంది పప్పు | కంది పిండి | కంది పిండి వంటలు | | తదితర ఉత్పత్తులు |
| మినుములు | మినప పప్పు | మినప పిండి | మినప పిండి వంటలు | | తదితర ఉత్పత్తులు |
| నువ్వులు | నువ్వుల నూనె | నువ్వుల గింజలు | నువ్వుల చిక్కి | నువ్వుల క్యాండీ | తదితర ఉత్పత్తులు |
| సన్‌ఫ్లవర్ | సన్‌ఫ్లవర్ నూనె | సన్‌ఫ్లవర్ గింజలు | సన్‌ఫ్లవర్ ప్రోటీన్ బార్లు | | తదితర ఉత్పత్తులు |
| ధనియాలు | ధనియాల పొడి | మసాలా పొడి | సాంబార్ పొడి | రసం పొడి | తదితర ఉత్పత్తులు |
| అల్లం | అల్లం పొడి | అల్లం టీ ప్రీమిక్స్ | అల్లం పేస్ట్ | | తదితర ఉత్పత్తులు |
| బేకరీ | బ్రెడ్ | బిస్కట్లు | కేక్స్ | చాక్లెట్ | డోనట్స్ తదితర ఉత్పత్తులు |
| స్నాక్స్ | ఆలూ చిప్స్ | మురుకులు మొదలైనవి | పాప్ కార్న్ | అటుకులు | మరమరాలు/బొరుగులుత దితర ఉత్పత్తులు |
| అటవీ ఉత్పత్తులు | తేనె | అరణ్య ఫలము జామ్స్ | ఆయుర్వేద టీ పొడి | | తదితర ఉత్పత్తులు |
| పాలు | పెరుగు | వెన్న | పన్నీర్ | కోవా | తదితర ఉత్పత్తులు |
| చేపలు మరియు సముద్ర ఉత్పత్తులు | చేపల/రొయ్యల నిల్వ పచ్చడి | ఎండు చేపలు | ఊరవేసిన చేపలు | సముద్ర ఉత్పత్తులు | తదితర ఉత్పత్తులు |
| చింతపండు | చింతపండు గుజ్జు | చింతపండు పొడి | గింజలు తీయబడ్డ చింతపండు | | తదితర ఉత్పత్తులు |
| పుట్టగొడుగులు | పుట్టగొడుగుల పొడి | పుట్టగొడుగుల ఊరగాయ | ఎండిన పుట్టగొడుగులు | | తదితర ఉత్పత్తులు |

పై జాబితా సూచిక మాత్రమే. ఏదైనా ఆహార ఉత్పత్తి తయారీకి PMFME నుండి తోడ్పాటు పొందవచ్చు.
మరిన్ని వివరాలకు మా వెబ్‌సైట్ PMFMEAP.ORG ని లేదా సంభందిత DRPని సంప్రదించగలరు.

## సమర్పించవలసిన పత్రాలు

- ఆధార్ కార్డ్
- పాన్ కార్డ్
- పరిశ్రమ తాలూకా అడ్రస్ ప్రూఫ్ ( వాటర్ బిల్ / కరెంట్ బిల్ / ఫోన్ బిల్ / గ్యాస్ బిల్ )
- పరిశ్రమ నిర్వహించు బిల్డింగ్ లేదా భూమి తాలూకు ఓనర్‌షిప్ ధ్రువీకరణకు కావలిసిన రుజువు
- గడచిన 6 నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్ / అప్‌డేట్ చేసిన పాస్‌బుక్ నకలు
- కొనుగోలు చేయాలనుకుంటున్న మిషినరీ తాలూకు లేదా నిర్మించాలనుకుంటున్న షెడ్ తాలూకు కొటేషన్